క్లుప్తంగా

ఘనంగా వరికూటి జన్మదిన వేడుకలు



టంగుటూరు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వరికూటి

టంగుటూరు: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు జన్మదిన వేడుకలు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేపించి, శాలువ, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అనంతరం భారీ కార్ల ర్యాలీతో వేమూరు నియోజకవర్గానికి తరలి వెళ్లి నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీఅధ్యక్షులు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆనం సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సద్వినియోగం చేసుకోండి



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ షెబా

జరుగుమల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఏ.షెబా కోరారు. రామచంద్రాపురంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో 75 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ద్విచక్ర వాహనదారుడికి తీవ్రగాయాలు

టంగుటూరు: ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. కొండపి గ్రామానికి చెందిన సుధాకర్ టంగుటూరు వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో తన ద్విచక్ర వాహనంపై పోతుండగా తహసీల్దార్ కార్యాలయం సమీపంలో అడ్డవాగు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డు అంచుకు దూసుకుపోయి ముళ్లపొదల్లో పడిపోయాడు. దీంతో ముఖం, ఒంటిపై తీవ్రగాయాలు కాగా గ్రామస్తులు అతనిని, ద్విచక్ర వాహనాన్ని బయటకు తీసి, చికిత్స నిమిత్తం పీహెచ్‌సీకి తరలించారు.

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

టంగుటూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు 21వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రత్నజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మర్లపాడు 1, మల్లవరప్పాడు 1, కొణిజేడు 2, పొందూరు 1, టంగుటూరు1లో 1, సూరారెడ్డిపాలెం 1 మొత్తం 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

19 నుంచి ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ



సింగరాయకొండ: మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చైతన్యకృష్ణ

సింగరాయకొండ: మండలంలో ఈనెల 19 నుంచి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి చైతన్యకృష్ణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం వైస్ ఎంపీపీ షేక్ షకీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. డాక్టర్ చైతన్య కృష్ణ మాట్లాడుతూ మొదటి ఫేస్ కింద పాకలలో కార్డుల పంపిణీ జరుగుతుందని వివరించారు. ఎంఈఓ బి. శివన్నారాయణ మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపించిందని వాటిని విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8.29 లక్షలు

కందుకూరు: పవిత్ర పుణ్యక్షేత్రం మాలకొండ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శనివారం జరిగిన ప్రత్యేక పూజల సందర్భంగా రూ. 8,29,197 హుండీ ఆదాయం వచ్చినట్లు దేవస్థాన ఈఓ కేబీ శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్తర పూజలతో రూ.7400, కుంకుమార్చనకురూ.26,320లు, తలనీలాల వల్ల రూ.26,175, ప్రత్యేక దర్శనం వల్ల రూ.1,69,200, రూమ్ అద్దెల వల్ల రూ 32,960, లడ్డు ప్రసాదం విక్రయం వల్ల రూ.2,01,830, అన్నదానం ట్రస్టుకు రూ.3,36,252ఆదాయంవచ్చినట్లు పేర్కొన్నారు.

నష్టపోయిన రైతులందరికీ పరిహారం

- పార్టీలకతీతంగా అర్హులందరికీ న్యాయం జరగాలి
- రైతుకు భూమే జీవనాధారం
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అన్నదాతకు భూమే జీవనాధారం.. కష్టాల్లో, నష్టాల్లో ఉన్న వారిని గుర్తించి.. ప్రభుత్వ సాయం అందించి వారి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి వ్యవసాయాధికారిపై ఉందని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో నియోజకవర్గంలోని ఆరు మండలాల వ్యవసాయాధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పంట నష్ట సర్వేలో పార్టీలకతీతంగా పంట నష్ట పోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా అధికారులు పనిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, సచివాలయ వ్యవసాయ అధికారులు పర్యటించి పరిహార జాబితాలను సిద్ధం చేయాలన్నారు. పంటనష్టం జరిగిన ఏ రైతుకు అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. తుఫాన్ ధాటికి కొన్ని చోట్ల వేసిన పంట దెబ్బతినగా.. వాటి స్థానంలో తిరిగి కొత్త పైరు వేశారని, వాస్తవాన్ని క్షేత్ర స్థాయిలో విచారించి, పరిశీలించి నిజంగా నష్టపోయిన రైతు కూడా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ విపత్తులతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి రైతు భూమిని ఈ– పంట నమోదు చేయించాలన్నారు. తద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందచేస్తున్న ఫలాలు, పెట్టుబడి రాయితీ పథకాలు, ప్రధానమంత్రి ఫసల్, బీమా యోజన, తదితర పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతు సంక్షేమ పథకాలతో రైతే రాజుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అధికారులు కూడా అండగా నిలవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అర్హత కలిగిన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా



పాల్గొన్న వ్యవసాయ అధికారులు, సిబ్బంది

పరిపాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఏడీఏ ఆ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగానాయకులరెడ్డి, ఆరు మండలాల ఏఓలు, వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అట్లా చిన కొండారెడ్డి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు అట్లా చిన కొండారెడ్డి (59) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. స్వగ్రామమైన చీర్లదిన్నె పంచాయతి అట్లావారిపల్లిలో చిన కొండారెడ్డి భౌతికకాయాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. కొండారెడ్డి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అట్లా చిన కొండారెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి చీర్ల దిన్నె పంచాయతీలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పార్టీ జేసీఎస్ మండల కన్వీనర్, ఎంపీటీసీ అట్లా రామచంద్రారెడ్డి, పులి లక్ష్మి, నాయకులు ఐజాక్, గజ్జల నర్సారెడ్డి, వెంకటరెడ్డి, బొడిరెడ్డి, జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి తదితరులు అట్లా చిన కొండారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పాఠశాలకు రూ. 50 వేల సాయం



సింగరాయకొండ: శానంపూడి పాఠశాలకు బీరువా, పుస్తకాలు అందజేసిన దృశ్యం

సింగరాయకొండ: మండలంలోని శానంపూడి ప్రాథమికోన్నత పాఠశాలకు బెంగళూరుకు చెందిన బ్రెడ్ సొసైటీ సభ్యుడు, సాఫ్ట్‌వేర్, స్థానికుడు కారశాల శ్రీనివాసరావు 50 వేల రూపాయల విలువ గల పుస్తకాలు, పుస్తకాలు పెట్టుకోవటానికి బీరువా అందజేశారని హెచ్‌ఎం జి. వీరమ్మ తెలిపారు. శ్రీనివాసరావు ఎంతో విలువయిన పుస్తకాలు అందించారని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తన స్వస్థలమైన శానంపూడి గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో తన తల్లి కారసాల అమ్మాయమ్మ జ్ఞాపకార్థం ఈ సహాయం చేశానని పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. పులివర్తి సీతారాం, ఉపాధ్యాయుడు, గ్రంథాలయం ఇన్‌చార్జి చిలకపాటి సుధాకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి



ఓటర్ క్లెయిమ్ రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో జాన్ ఇర్విన్

పామూరు: మండలంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పూర్తి పారదర్శక ఓటర్ల జాబితాను రూపొందించేందుకు బీఎల్‌ఓలు అంకితభావంతో విధులు నిర్వహించాలని కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి శనివారం వచ్చిన ఆయన కార్యాలయంలో ఓటర్ల నమోదు కోసం, తొలగింపులు, సరవణల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, బీఎల్‌ఓలతో ఆయన మాట్లాడుతూ ఓట్ల తొలగింపులో పూర్తి ఆధారాలు ఉంటేనే తొలగించాలన్నారు. శాశ్వత మైగ్రేషన్ ఓట్లు తొలగించే క్రమంలో బీఎల్‌వోలు విధిగా నివేదిక రాసి సిఫార్సు చేయాలన్నారు. మృతుల ఓట్ల తొలగింపునకు మృతి చెందిన వారి మరణ ధృవీకరణ పత్రాన్ని జతపరచాలన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్‌ఓలు ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో అసైన్‌మెంట్ కమిటీద్వారా భూములు పొందిన వారి జాబితాలను సిద్ధం చేసి ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు ఉన్నారు, రికార్డులో ఎవరిపేరున ఉందో మొదలైన వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. అవసరమైతే గ్రామ సభలో ప్రజల నుంచి వివరాలు సేవరించి ఆధారాలు కూడా తీసుకోవాలన్నారు. తహసీల్దార్ ఆవుల సురేష్, వీఆర్‌ఓలు, బీఎల్‌వోలు ఉన్నారు.

కనులపండువగా గ్రామోత్సవం



అక్షింతలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

పామూరు: అయోధ్యం రామ మందిరం సీతారాముల అక్షింతలను మండల విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో శనివారం రాత్రి పామూరులో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను తలపైపెట్టుకుని పాదయాత్రగా గ్రామోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేవీ రమణయ్య, దరిశి సత్యనారాయణ, మస్తాన్‌రావు, పాబోలు శివ, పబ్బతి నారాయణగుప్తా, శేగు క్రిష్ణయ్య, వరదా ఓబులీసు, పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక డిజిటల్ విద్యాబోధన



మాట్లాడుతున్న ఎంఈఓ రాజాల కొండారెడ్డి

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక డిజిటల్ విద్యాబోధన జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈవిషయాన్ని గుర్తెరగాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం హెచ్‌ఎం ఖాదరున్నీసాబేగం అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 21న మండలంలోని 13 పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 402 మంది విద్యార్థులకు బైజూస్ ట్యాబ్స్ పంపిణీ చేశామన్నారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు, ఆయా సబ్జెక్టులలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపేలా చూడాలన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

- రూ.32,800 నగదు స్వాధీనం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని హాజీపురం పంచాయతీ వ్యవసాయ పొలాల్లో పేకాట స్థావరంపై పోలీసులు రైడ్ చేసి నలుగురు పేకాటరాయుళ్లను అదుపులోనికి తీసుకున్నారు. ఎస్సై శివనాగరాజు ఇచ్చిన సమాచారం మేరకు..హాజీపురం పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపలోనికి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ 32,800 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపరుస్తామన్నారు.

ఇంటింటికీ కుళాయిలతో నీటి కష్టాలకు పరిష్కారం



ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

పామూరు: ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయడం ద్వారా నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పుట్టంనాయునిపల్లెలో శనివారం జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరు సరఫరా చేసేందుకు రు.20 లక్షలతో నిర్మింపతలపెట్టిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి వారు భూమిపూజచేశారు. కార్యక్రమంలో గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌ఖాదర్‌బాషా, వేముల రాంబాబు, మానం వెంగయ్య, జొన్నలగడ్డ గోవిందయ్య, వెంకటక్రిష్టారెడ్డి, గద్దగోటి వేమయ్య, చినవేమయ్య, మేడసాని వెంకటస్వామి, బొల్లా వెంకటసుబ్బయ్య, చిందే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలు నిబంధనలు అతిక్రమించవద్దు

కొండపి (సింగరాయకొండ): ఆర్‌ఎంపీలు లైసెన్స్ పత్రాలు లేకుండా ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తుండటంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదమని జిల్లా వైద్యాధికారి ఎస్. రాజ్యలక్ష్మి అన్నారు. కొండపి మండల కేంద్రంలోని ఆర్‌ఎంపీ ఆస్పత్రులను, క్లినికల్ ల్యాబ్‌లను శనివారం తనిఖీ చేశారు. రెండు ఆర్‌ఎంపీ ఆస్పత్రులను తనిఖీ చేసి వారి వద్ద సరైన పత్రాలు లేకపోవటంతో వారితో పాటు మరో ముగ్గురు ఆర్‌ఎంపీలకు ఈనెల 18 ఉదయం 11 గంటలకు ఒంగోలులోని తన కార్యాలయంలో కలవాలని నోటీసులు జారీ చేశారు. ఒక క్లినికల్ ల్యాబ్ పరిశీలించగా అతని వద్ద ఎటువంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేవని, అంతే కాక ఫిజియోథెరపీ అని ప్రకటనలు ఇవ్వటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. డీఎంఅండ్ హెచ్‌ఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అనంతరం పెట్లూరు ప్రాథమిక ఆస్పత్రిని రికార్డులను తనిఖీ చేశారు.

ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజుకు సన్మానం



సాల్మన్‌ను సన్మానిస్తున్న దుర్గం బాప్టిస్ట్ చర్చి కమిటీ

కనిగిరి రూరల్: కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చి కమిటీ అధ్వర్యంలో నూతనంగా నియమితులైన ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన తనకు ఉన్నత పదవి రావడం దేవుని కృపగా తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఏఎంసీ చైర్మన్‌గా చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు అందేలా కృషి చేస్తానన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపుడి మాణిక్యరావు, దుర్గం బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ డాక్టర్ ప్రభు మనోహర్‌దాస్, చర్చి చైర్మన్ విద్యా సాగర్, సెక్రటరీ సర్వోన్నత కుమార్, ట్రెజరర్ రత్నకుమార్, స్టాడింగ్ కమిటీ సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం దుర్గం చర్చికమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ పాస్టర్లకు ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.

ప్రైవేట్ పాఠశాల తనిఖీ

గుడ్లూరు: స్థానిక బీసీ కాలనీలో ఉన్న శ్రీచైతన్య ప్రవేట్ పాఠశాలను కందుకూరు డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను, రిజిష్టర్లు, తరగతి గదులను డిప్యూటీ డీఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్షా కేంద్రాల కేటాయింపునకు సంబంధించి పాఠశాలను తనిఖీ చేశామన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతలు కల్పించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించామన్నారు. ఆయన వెంట ఎంఈఓ–2 గోవర్ధన్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించండి

కనిగిరి రూరల్: ప్రతి వార్డులోని బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాలను నిశితంగా పరిశీలించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శనివారం 20వ వార్డు ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ వరకు ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు క్షేత్ర స్థాయిలో సమన్వయంగా చేయాలన్నారు. వార్డులోని ప్రతి వీధిలోని ఓటర్లపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంట్లో వివరించి, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలిచేలా చైతన్యవంతులను చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తోందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ పసుపులేటి దీప, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలానీ, పి.అరుణోధర్, కంటు గురవయ్య, తొగురు పిచ్చయ్య, కంటు శ్రీనివాసులు, విశ్రాంత ఏఈ నారాయణ, లచ్చర్సు, మునీర్, ఆర్‌ఎంపీ బాషా, సుభాని, శ్రీను, కృష్ణా, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు శాశ్వత హక్కు



మాట్లాడుతున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మద్రిపూడి: అసైన్డ్ భూములకు 20 ఏళ్లు పూర్తి అయితే శాశ్వత భూ హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మద్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. 4 గ్రామాల్లో భూ సర్వే ప్రక్రియ పూర్తి అయిందన్నారు. తహసీల్దార్ బి. హరిబాబు మాట్లాడుతూ మండలంలో 13160 రేషన్ కార్డులున్నాయని నిత్యావసరాల పంపిణీ ప్రతి నెలా 16 లోపు పూర్తి అవుతోందన్నారు. ఎంఈఓ ప్రసాద్‌రెడ్డి ప్రసంగిస్తుండగా.. సర్పంచ్‌లు కలుగజేసుకుని మూలనపడి ఉన్న వాటర్ ప్లాంట్‌లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఎస్సీ కాలనీకి తాగునీరు అందించాలని కోఆప్షన్ సభ్యులు కోండ్రు ఇజ్రాయిల్ ఆర్‌డబ్ల్యూస్ ఏఈ జైపాల్‌ను కోరారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి కలుగజేసుకుని మద్రిపూడి చెరువు కట్టకింద ఉన్న కోనేటి రక్షణగోడ పడిపోయిందని సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారన్నారు. తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ ఎస్. సుదీపా, ఏపీఎం బాబురావు, ఈఓఆర్డీ సాంబశివరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ మాధవరావు, జెడ్పీటీసీ సభ్యులు మాకినేని వెంకట్రావు సుధారాణి, ఏఓ ఎస్‌కే ఖాశింపీర పాల్గొన్నారు.

కదిరి కళాశాల విద్యార్థినుల సత్తా



తిరుపతిలో బహుమతులు అందుకుంటున్న కదిరి కళాశాల విద్యార్థినులు

సీఎస్‌పురం(పామూరు): తిరుపతిలోని ఎస్వీ వ్యవసాయ కళాశాల వేదికగా ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలో 2023–24 విద్యాసంవత్సరానికి సంబందించి బాలికల విభాగంలో నాలుగురోజులపాటు నిర్వహించిన రెండవ విడత అంతర కళాశాలల క్రీడా పోటీలలో సీఎస్‌పురం కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి అత్యధిక బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా శుక్రవారం జరిగిన బహుమతి ప్రధానంలో వారు జిల్లా ఏఎస్పీ జె.కులశేఖర్, ప్రాంతీయ వ్యవసాయ ఏడీ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డిలు విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందుకున్నారు. కాగా కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న కే.కృపా షార్ట్‌పుట్‌లో మొదటి బహుమతి, లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి, షటిల్‌లో మొదటి బహుమతి సాధించింది. హైజంప్‌లో ఏ.వెన్నెల ద్వితీయ బహుమతి, 400 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ బహుమతి బి.సంకీర్తన, తృతీయ బహుమతి ఎ.వెన్నెల సాధించారు. ఈసందర్భంగా పోటీల్లో రాణించిన విద్యార్థులను కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, చైర్మెన్ కేవీప్రకాశ్‌రావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారది, కళాశాల డీన్ నున్నా త్రిమూర్తులు అభినందించారు. పీడీ బండారు రవీంద్రబాబు, బి.మౌనిక, విద్యార్థి వ్యవహారాల ఇన్‌చార్జి డాక్టర్ కుమీర, అధ్యాపకులు పాల్గొన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న లీడ్‌బ్యాంక్ మేనేజర్ అబ్దుల్

పామూరు: బ్యాంకర్లు రుణ లక్ష్యాలు అధిగమించేలా రుణాలు మంజూరుచేయాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ రహీం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శనివారం స్థానిక కెనారాబ్యాంక్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జాయింట్ మండల్‌లెవల్ బ్యాంకర్స్ కమిటీస్ (జేయంఎల్‌బిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం అబ్దుల్ రహీం మాట్లాడుతూ ఎల్‌డీసీ కార్డులు ఉన్న కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. సాగు భూములు ఉండి ఇప్పటి దాకా పంట రుణాలు తీసుకోని వారికి వ్యవసాయ రుణాలు మంజూరుచేయాలన్నారు. పీఎం ఈజీపీ పథకం కింద వ్యాపార, పశుసంవర్థక పలు రకాల రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. పొదుపు మహిళలకు విరివిగా రుణాలు ఇచ్చి వారు స్వయం ఉపాధి కోసం యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. రుణాల మంజూరులో జాప్యం లేకుండా పారదర్శకంగా రుణాలను మంజూరుచేయాలని, రుణాల మంజూరులో నిబంధనలు, విధి విధానాలను, పలుసూచనలు బ్యాంకు మేనేజర్లకు చేశారు. డీఆర్‌డీఏ డీపీఎం బి.సుబ్బారావు, రూడ్‌సెట్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి, ఎస్బీ మేనేజర్ ఏసుపాదం, సీఎస్‌పురం కెనరాబ్యాంక్ చీఫ్‌మేనేజర్ సంజయ్, పామూరు, సీఎస్‌పురం మండలాల బ్యాంకు మేనేజర్లు, వెలుగు ఏపీఎం విద్యాసాగర్, సీసీలు మస్తాన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, దానియేలు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఆర్డీఓ

కనిగిరి రూరల్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ కేక్‌ను ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వి కట్ చేసి, క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్‌లో అన్ని మండలాల తహసీల్దార్లు లక్ష్మీనారాయణ, యు పుల్లారావు, సురేష్, షాజిదా, ప్రవీణ్, వాసు, అశోక్, సువర్ణ, హరిబాబు, నాగుల్ మీరా, డీఏఓ బసిరెడ్డి జయవర్ధన్‌రెడ్డి, ఎలక్షన్ డీటీ రమేష్, కిషోర్‌రెడ్డి, ఏఎస్ఓ రమణారెడ్డి, డివిజన్‌లోని రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.